ప్రజాశక్తి
శనివారం 21 జనవరి 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

నిధులివ్వకుండా భూ సేకరణ!



నదుల అనుసంధానం పనుల శిలాఫలకాన్ని 2018లో ఆవిష్కరిస్తున్న చంద్రబాబు

- రైతుల అభ్యంతరాలను పట్టించుకోని అధికారులు
- భాగస్వామ్యం కాని పల్నాడు ప్రజా ప్రతినిధులు
- కాగితాల్లోనే వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గోదావరి-పెన్నా నదులు అనుసంధాన పనులు కాగితాలకే పరిమితమయ్యాయి. గోదావరి-పెన్నా అనుసంధానంలో భాగంగా మొదటి దశ పనులకు 2018 నవంబరు 26న నకరికల్లులో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రారంభం కాని ప్రాజెక్టులపై సమీక్ష చేసి ఈ పథకాన్ని తొలుత రద్దు చేశారు. ఆ తర్వాత వైఎస్సార్ పల్నాడు కరువు నివారణ పథకంగా పరిపాలన అనుమతిచ్చారు. వైకుంఠపురం గ్రామం నుంచి ఐదు ఎత్తిపోతలను ఏర్పాటు చేసి పల్నాడు జిల్లా నకరికల్లు వద్ద నాగార్జున సాగర్ కాల్వలోకి గోదావరి జలాలను మళ్లించాలని నిర్ణయించారు.

పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజికి వచ్చే గోదావరి జలాలను సాగర్‌లోకి మళ్లించే ఈ పథకానికి 2018 సెప్టెంబరు 5న అప్పటి టిడిపి ప్రభుత్వం రూ. 6020.15 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన ఆమోదం ఇచ్చింది. ఈ మేరకు పథకం పేరు మార్చి వైసిపి ప్రభుత్వం కూడా భూసేకరణ ప్రక్రియను కొనసాగించింది. అమరావతి, పెదకూరపాడు, క్రోసూరు, సత్తెనపల్లి, రాజుపాలెం మండలాలలో ప్యాకేజి ఒకటి కింద 2128.32

▶ 2లో



రాస్తారోకో చేస్తున్న దళిత, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు

సబ్‌ప్లాన్ కోసం రాస్తారోకో

- నరసరావుపేటలో దళిత, గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ - సత్వరమే ఆర్డినెన్స్ జారీ కోసం డిమాండ్
- చట్టం కాల పరిమితి రెండ్రోజుల్లో ముగుస్తున్నా సిఎం ఎందుకు స్పందించరని ఆగ్రహం
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేయాలన్న నాయకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం శాశ్వత అమలు కోసం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో దళిత, గిరిజన, ప్రజా సంఘాలు శుక్రవారం నిరసన చేపట్టాయి. ఆర్‌డిఒ కార్యాలయం నుండి గడియారస్తంభం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం అక్కడే రాస్తారోకో చేశారు. కొద్దిసేపటి తర్వాత ఆర్‌డిఎం ఎం.శేషిరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా పదేళ్ల కిందట వచ్చిన సబ్‌ప్లాన్ చట్టం కాలపరిమితి రెండ్రోజుల్లో ముగియనుందని, దీన్ని శాశ్వతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సత్వరమే ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్టం చేయాలన్నారు. సబ్‌ప్లాన్ చట్టం రాకముందు ఎస్సీ, ఎస్టీ కాలనీలు అధ్వానంగా ఉండేవని, తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, శ్మశానవాటికలు, ఇతర సదుపాయాలు లేక తీవ్ర వివక్షకు గురయ్యేవని చెప్పారు. ఈ దుస్థితిపై అనేక పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పదేళ్ల కిందట సబ్‌ప్లాన్ చట్టం తేశారని, అప్పటి నుండి ఎస్సీ, ఎస్టీ కాలనీలు కొద్దిమేర అభ్యున్నతి సాధించాయని, సదుపాయాలు సమకూరాయని చెప్పారు. ఈ చట్టం ప్రకారం ఖర్చుచేయాల్సి నిధుల్లో 54.5 శాతమే ఖర్చు చేశారని, దీంతో అభివృద్ధి అరకొరగానే మిగిలిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చేలా చట్టాన్ని అమలు చేయాలని,

▶ 2లో

ఘనంగా ఎన్ఐడి మొదటి స్నాతకోత్సవం

వార్త మెయిన్‌లో



డిగ్రీలు పొందిన వారితో అధ్యాపకులు

వాటర్ ప్లాంట్లలో తనిఖీ

2లో



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

రైతు సమస్యలపై ఏప్రిల్ 5న చలోఢిల్లీ

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-గుంటూరు

రైతు సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 5న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. అన్ని పంటలకూ స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ మోటార్లకు

▶ 2లో

26న ట్రాక్టర్స్ ర్యాలీలు నిర్వహించండి

పోస్టర్‌ను ఆవిష్కరించిన రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా నాయకులు

8 లో

చేతి వృత్తిదారులకు నిధులు కేటాయించాలి

- సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి - వృత్తిదారుల అభ్యున్నతి, సంక్షేమానికి కృషి చేయాలి
- జిల్లా సమన్వయ కమిటీ సమావేశం డిమాండ్
- 30న విజయవాడలో రాష్ట్ర సదస్సు జయప్రదానికి పిలుపు

5 లో

రైతులకు మద్దతు ధర దక్కేలా చూడాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

8 లో



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఐజి త్రివిక్రమవర్మ పక్కన, ఎస్పీ, ఎఎస్‌పి

కానిస్టేబుల్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

- నరసరావుపేటలో 18, సత్తెనపల్లి ఒక కేంద్రం
- హాజరుకానున్న 11,088 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు
- వివరాలు వెల్లడించి ఐజి త్రివిక్రమవర్మ
- గుంటూరులో కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

2 లో



వాటర్ ప్లాంట్లలో తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పై పలు శాఖల అధి కారులు శుక్రవారం తనిఖీ చేశారు. గుంటూరు వెస్ట్ మండలం నల్లపాడులోని జనతా ఇండ స్ట్రీస్, విస్డం అసోసియేట్స్, బాపట్ల జిల్లా వేటపాలెం మండలం కొత్తపేటలోని అమరావతి వాటర్ ప్లాంట్, స్వాతి వాటర్ కంపెనీ, పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని శ్రీ లక్ష్మీ ఆక్వా ఫ్రెష్, నరస రావుపేట నాలో వరుణ్ వాటర్ ఇండస్ట్రీస్ లను తనిఖీ చేసి ల్యాబ్ టెస్ట్ నిర్వహణ, స్టోరేజ్ ట్యాంక్, ఫిల్టర్ల క్లీనింగ్, ప్యాకింగ్ లైసెన్సులు, రికార్డుల నిర్వహణ, కాలుష్య నియంత్రణ, భూగర్భ జల శాఖ, ప్రజా ఆరోగ్య శాఖ అనుమతులు మొదలగు అంశాలపై తనిఖీలు చేసి నీటి నమూనాలను సేకరించారు. ఫుడ్ సేఫ్టీ రెగ్యులేషన్స్ 2011 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించడంతో వేటపాలెం మండలం కొత్తపేటలోని వాటర్ ప్లాంట్స్ నుండి 1386 వాటర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్సు సిఐలు శ్రీహరిరావు, లక్ష్మా రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి వాసంతి, తహశీల్దార్ నాగమల్లేశ్వర రావు, ఎఈ శివనారాయణ, అసిస్టెంట్ జియాలజిస్ట్ ప్రసాద్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సైదులు, ఎస్.ఐ. రామచంద్రయ్య, ఏఈవో మల్లిఖార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు టిడిపి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు వికా స్ నగర్‌లో ఈ నెల ఒకటో తేదీన జనతా వస్త్రాల పంపిణీలో వికాస్ నగర్‌లో జరిగిన తొక్కిసలాటలో మతి చెందిన కుటుంబ సభ్యులకు టిడిపి నాయ కులు శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి రూ.5 లక్షల చొప్పున చెక్కులను అం దించారు. తొక్కిసలాటలో మృతులు షేక్ బీబీ,గోపిదేశీ రమాదేవి, సయ్యద్ ఆసియా కుటుంబ సభ్యులకు తెలుగు దేశం పార్టీ తరపున ప్రకటించిన రూ.5 లక్షల చెక్కును పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు అందజేశారు. ఒక్కో కుటుంబానికి పార్టీ తరుపున రూ.5 లక్షలు ఇచ్చామని ఆనంద్‌బాబు తెలిపారు. తొలుత బాధిత కుటుంబ సభ్యులను కలిసి టిడిపి నాయకులు వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. మృతుల చిత్రపటాల వద్ద నివాళి అర్పించారు. టిడిపి నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు ఆయన వెంట ఉన్నారు.

ఒంటరిగా ఉన్న మహిళపై అసభ్యప్రవర్తన

ప్రజాశక్తి నాదెండ్ల

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని చిరుమామిళ్ల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. నాదెండ్ల ఎస్సై ఆవుల భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మహిళ ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన విజయభాస్కర్‌రెడ్డి, ఇంట్లోకి ప్రవేశించి ఆమెపై అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలు కేకలు వేయడంతో ఇంట్లోకి వెళ్లిన ఆమ మామను పక్కకు నెట్టేసి అతను అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సంఘటన గురించి వారి పెద్దలు అడగగా, కుటుంబ సభ్యులందరినీ చంపుతానని బెదిరించారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కానిస్టేబుల్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

- నరసరావుపేటలో 18, సత్తెనపల్లి ఒక కేంద్రం
- హాజరుకానున్న 11,088 మంది అభ్యర్థులు
- పరీక్ష కేంద్రాల మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా చర్యలు
- వివరాలు వెల్లడించి ఐజి త్రివిక్రమవర్మ
- గుంటూరులో కేంద్రాలకు ఎస్పీ ఆరిఫ్‌హాఫీజ్ పరిశీలన

ప్రజాశక్తి - నరసరావుపేట

పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఆదివారం నిర్వహించే ప్రాథమిక రాత పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు గుంటూరు రేంజ్ ఐజి సిఎమ్ త్రివిక్రమవర్మ చెప్పారు. ఈ మేరకు శుక్రవారం పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో 18 సెంటర్లు, సత్తెనపల్లిలో ఒక సెంటరులో పరీక్షలు ఉంటాయని, 11,088 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని, 10 గంటల్లోపు రావాల్సి ఉంటుందని, మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే పరీక్షా కేంద్రం నుండి బయటకు పంపుతామని వివరించారు. నిర్ణీత సమయం తర్వాత పరీక్ష హాలులోకి అభ్యర్థులను అనుమతించబోమని, ముందుగానే కేంద్రానికి వచ్చేలా విద్యార్థులు జాగ్రత్త పడాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తామ్మన్నారు. స్మార్ట్ వాచీలు, సెల ఫోన్లు, ఇతర ఎలక్ట్రిక్ పరికరాలేవీ పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని, అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఈ నిబంధనలను పాటించాలని స్పష్టం చేశారు. చీఫ్ సూపరిటెండెంట్ వద్ద మాత్రమే సెల్‌ఫోన్ ఉంటుందని తెలి పారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్, ఇతర అవకతవకలకు తావులేకుండా ప్రతి అభ్యర్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతిస్తామని చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద సిఐ, ఎస్ఐ బందోబస్తు విధుల్లో ఉంటారని, వెయ్యి మందికిపైగా అభ్యర్థులున్న కేంద్రాల వద్ద డీఎస్పీ ఈ బాధ్యతలు చూస్తారని చెప్పారు. డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షిస్తారన్నారు. ఆచార్య నాగా ర్జున యూనివర్సిటీ నుండి ఇన్విజిలేటర్లు వస్తారని, కాకినాడ జెఎన్‌టియు నుండి ఇప్పటికే వచ్చిన ప్రశ్నపత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో సిసి కెమెరా నిఘాలో భద్రపరి చామని తెలిపారు. పరీక్షలు అనంతరం సమాధాన పత్రాలను మళ్ళీ యూనివర్సిటీకి చేర్చే వరకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించామని చెప్పారు. పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు (అడ్మిన్) ఎస్పీ జి.బిందుమాధవ్, డీఎస్పీ చిన విజయ భాస్కర్‌రావు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



గుంటూరులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

పరీక్ష కేంద్రాల్లో ఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈనెల 22న జరగనున్న పోలీస్ కానిస్టేబుల్ నియామక రాత పరీక్ష గుంటూరు రేంజిలో 30916 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరికోసం 45 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షల సమన్యకర్తగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.సిద్దయ్య వ్యవహరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ శుక్రవారం పరిశీలించారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాన్ని ఒకరోజు ముందే చూసుకోవాలని ప్రొఫెసర్ సిద్ధయ్య సూచించారు. గుంటూరు జిల్లాలో పరీక్ష కేంద్రాలుగా ఉన్న నంబూరు వివిఐటి కళాశాల, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, గుంటూరు ఎసి కాలేజీ, జేకేసి కాలేజీ, మాజేటి గురవయ్య కాలేజీ, బండ్లమూడి హనుమాయమ్మ కాలేజీ, ఎఎల్ బిఈడి కళాశాల, బ్రాడిపేటలో ఉన్న కేరీర్ కాలేజీ, విద్యానగర్ జి.వి.ఆర్. కళాశాలను ఎస్పీ సందర్శించారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ తదితర అక్రమాలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. దళారుల మాటలు విని మోసపొవద్ధని, అలాంటి వారిపై నిఘా ఉంచామని అన్నారు.

నిధులివ్వకుండా భూ సేకరణ!

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. అయితే ఇప్పటి వరకు 1143.32 ఎకరాలకే డ్రాఫ్టు డిక్లరేషన్ జారీ చేశారు. ప్యాకేజి రెండు కింద మరో 1309.44 ఎకరాలు సేకరించాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 1143.32 ఎకరాలకు డ్రాఫ్టు డిక్లరేషన్ జారీ చేశారు. మొత్తం ఏడు మండలాల పరిధిలో 23 గ్రామాల్లో 3052.85 ఎకరాల భూ సేకరణకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. భూసేకరణకు రూ.955.61 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తూ 2020 అక్టోబరు 27న జీవో జారీ చేశారు. ఈ భూ సేకరణ ప్రక్రియ పూర్తికాకుండానే ఐదు చోట్ల పంపుహౌస్‌ల నిర్మాణానికి అవసరమైన రూ.312 కోట్ల విడుదల చేయాలని జలవనరుల శాఖ సీఈ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

భూ సేకరణను పలు గ్రామాల్లో రైతులు వ్యతిరేకించారు. భూ సేకరణను వ్యతిరేకిస్తున్న రైతులతో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మంత్రులు చర్చించ లేదు. మొత్తం 66.60 కిలో మీటర్ల మేరకు కాల్వలు తవ్వాలని, ఐదు చోట్ల పంప్ హౌస్‌లు నిర్మించాలని, ఇందుకు 577 మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుందని డిపిఆర్‌లో పేర్కొన్నారు. కానీ ఈ పథకం ఇప్పటి వరకు భూసేకరణ ప్రక్రియ దశలోనే ఉండిపోయింది. ఇప్పటి వరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఇప్పట్లో పనులు ప్రారంభమయ్యే పరిస్థితి లేదు. సాగర్ ఆయకట్టుకు రోజుకు ఏడు వేల క్యూసెక్కుల నీటిని ఐదు ఎత్తిపోతల ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోసేలా ప్రాజెక్టు పనులు రూపకల్పన చేశారు. హరిశ్చంద్రపురం, లింగాపురం, ఉయ్యందన, గంగిరెడ్డిపాలెం, నకరికల్లులో ఎత్తిపోతల పథకాలను నిర్మించాలని తలపెట్టారు. కాల్వలన్నీ సాగర్ నుంచి దిగువకు ఉండగా ఈ పథకాలకు సంబంధించి దిగువ నుంచి ఎగువకు కాలువలను ఎత్తులేపి నీటిని ఎత్తిపోసేలా ప్రణాళిక రూపొందించారు. సాగర్ జలాశయంలో నీరు సరిగా లేకపోవడం, కృష్ణా జలాలను శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువగా మళ్లించడం వల్ల ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల పరిధిలోని సాగర్ రైతులు నష్టపోయారు. అంతేగాక ఇంత భారీ వ్యయంతో సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా ఐదు ఎత్తిపోతలలను చేపట్టడంపైనా భిన్నాభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

సబ్‌ప్లాన్ కోసం రాస్తారోకో

(మొదటి పేజీ తరువాయి)

గతంలో మాదిరి నిధులు కేటాయించకపోవడం, కేటాయించినా ఖర్చు చేయకపోవడం వంటివి తలెత్తకుండా చూడాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. పైగా సబ్‌ప్లాన్ నిధులను చట్ట విరుద్ధంగా దారి మళ్లించారని అన్నారు. సబ్‌ప్లాన్ చట్టం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తున్నా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. సబ్‌ప్లాన్ చట్టం చేయకుంటే దళిత, గిరిజనుల ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జి.రవిబాబు, ఎం.అంజనేయులు, ఎం.విల్సన్, ఎ.సుందరయ్య, కె.శరత్, జి.జాన్‌పాల్, జాన్ ప్రకాష్, ఎం.బ్రహ్మం, జోసఫ్, నగేష్, శ్రీను నాయక్, కె.రమేష్, కె.రోశయ్య, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, జి.విజయ్‌కుమార్, పి.వెంకటేశ్వర్లు, టి.పెద్దిరాజు, జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతు సమస్యలపై ఏప్రిల్ 5న చలోఢిల్లీ

(మొదటి పేజీ తరువాయి)

మీటర్లు పెట్టే కార్యక్రమం నిలిపేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి ప్రతి ఒక్క రైతుకు బీమా పరిహారం అందించాలని కోరారు. రైతు సమస్యలపై రెండేళ్ల నుండి దేశ వ్యాప్తంగా రైతులు అనేక రూపాల్లో ఉద్యమాలు నడుస్తున్నాయని, అయినా కేంద్రం పట్టించుకోవట్లేదని అన్నారు. రైతులపై భారాలు పడేలా ఎరువుల ధరలు అధికం చేసిందని, సబ్సిడీలు కుదిస్తోందని, పాడి పరిశ్రమను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ దారిలోనూ రాష్ట్ర ప్రభుత్వమూ నడుస్తోందన్నారు. రాష్ట్రంలో ఆర్‌బికెలు ఉత్సవిగ్రహాలుగా ఉన్నాయని, భూ సర్వే పేరుతో రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని చెప్పారు. ఈ సమస్యలన్నిటిపై రైతులను చైతన్య పరచేందుకు గ్రామ, మండల స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు పాశం రామారావు, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, ఎం.శివసాంబిరెడ్డి, కె.వెంకటశివరావు, ఎం.వెంగళరెడ్డి, కె.పూర్ణచంద్రరావు, వి.భారతి, ఎన్.నాగపార్వతి, టి.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుల్లో యువతే అధికం

ప్రజాశక్తి - నరసరావుపేట: యువకులే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని జిల్లా రవాణా శాఖాధికారి టికె.పరందామరెడ్డి ఆందోళన వెలిబుచ్చారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని జొన్నలగడ్డ పరిధిలో గల తిరుమల ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు, వాహన సిబ్బందికి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ రోజు రోజుకూ పెరుగుతోందని, అందరూ నిబం ధనలు పాటించడం ద్వారా ప్రమా దాలను నివారించొచ్చని చెప్పారు. సురక్షిత ప్రయాణాలే ప్రామాణికంగా వాహనాలు నడపాలని, నిబంధనలు పాటించకపోవ డమే ప్రమాదాలకు కారణమని వివ రించారు. డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, మద్యానికి బానిసలు కావొద్దని సూచించారు. ద్విచక్ర వాహనదార్లు హెల్మెట్, ఇతర వాహనాల వారు సీట్‌బెల్ట్‌ను తప్పనిసరిగా ధరిం చాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం అత్యంత ప్రమాదకరమన్నారు. మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు కార ణాలను వివరించారు. మోటారు వామన చట్టంలోని నిబందనలపై వీడియో ప్రద ర్శన ద్వారా అవగాహన కల్పించారు. కాలేజీ ప్రొఫెసర్ ఎస్.రామరావు మాట్లా డుతూ తమ కళాశాల విద్యార్థులను ద్విచక్ర వాహనంపై రావడానికి అనుమ తించ ట్లేదని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



ప్రజాశక్తి - వినుకొండ

రోడ్డుప్రమాదంలో మండలంలోని ఐన వోలుకు చెందిన షేక్ బాజి(34) దుర్మరణం చెందాడు. ద్విచక్ర వాహనంపై గుడికి వెళ్లిన అతను తిరిగి వస్తున్న క్రమంలో మండ లంలోని కృష్ణాపురం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ ఢీ కొట్టడంతో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు షేక్ బాజి ద్విచక్రవాహనంపై కాకాని దగ్గర దర్గాకు వెళ్లి తిరిగి వస్తున్నాడు. గుం టూరు- కర్నూలు రాష్ట్ర రహదారిపై కృష్ణా పురం-శావల్యాపురం మధ్య పెట్రోల్ బంకు సమీపంలో ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాజి అక్కడి కక్కడే మృతి చెందాడు. సమా చారం తెలు సుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. గుంటూరు డిపోకు చెందిన ఈ బస్సు మార్కాపురం నుంచి విజయవాడ వెళు తోంది. ఢీ కొట్టిన బస్సును పోలీస్‌స్టేషన్ కు తరలించారు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శవపంచ నామా నిర్వహించారు. బాజి మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి. రవికృష్ణ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

రోడ్డు ప్రమాద సంఘటనా స్థలాన్ని అటుగా వెళుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరిశీలించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను, మృతుల వివరాలను తెలుసుకుని సెల్ ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం అందజేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆయన సూచించారు.

వ్యవసాయ కూలి దుర్మరణం



ప్రజాశక్తి- పెదకూరపాడు

మండలంలోని జలాల్పురం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పాటిబండ్ల విజయ కుమార్ రహదారి ప్రమాదంలో శుక్రవారం మృతి చెందాడు. అమరావతి మండలం నరుకులపాడులో కూలి పనికి వెళ్లి వస్తూ తాళ్లూరులో రోడ్డు ప్రమాదానికి గుర య్యాడు. అనంతరం గుంటూరు జిజిహెచ్ కుతరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం జేశారు

మంచికల్లులో చోరీ

ప్రజాశక్తి - రెంటచింతల: మండలంలోని మంచికల్లులో నివెన్నా లింగమ్మ గృహంలో గురువారం రాత్రి దొంగ తనం జరిగినట్లు ఎస్సై సమీర్ బాషా తెలిపారు. ఇంటి తాళాలతో పాటు బీరువాను పగలగొట్టి మూడు సవర్ల బంగారు తాడు ,మూడు సవర్ల బంగారపు చంద్రహారం, 70 వేల నగదు ఎత్తుకెళ్లారు. వీటి విలువ రూ.2.14 లక్షలు దాకా ఉంటు దన్నారు బాధితురాలి ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సెల్‌ఫోన్ అపహరణ

రెంటచింతలలోనే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చార్జింగ్ పెట్టిన ఖరీదైన సెల్ ఫోను అపహరణకు గురైనట్లు బాధితుడు పాశం సైదా నాయక్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నాణ్యతే ప్రామాణికంగా ఉండాలి

ప్రజాశక్తి - రెంటచింతల: నాణ్యతే ప్రామాణికంగా తీసుకొని రహదారులను నిర్మించాలని క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ సుధా కర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని రెంటచింతల, పసర్లపాడు, గోలి తదితర గ్రామాల్లో నిర్మించిన సిసి రోడ్లు ,కమ్యూనిటీ హాలును పరిశీలించారు. రూ.2.20 కోట్లతో వీటిని నిర్మించినట్లు ఆయన తెలిపారు.

పోలీసు వ్యవస్థపై విశ్వాసం పెంపొందించాలి

పల్నాడు జిల్లా నేర సమీక్షలో ఐజి త్రివిక్రమ వర్మ

ప్రజాశక్తి-నరసరావుపేట

పెండింగ్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి పురోగతి సాధించాలని, ప్రజల్లో పోలీ సు వ్యవస్థపై నమ్మకం విశ్వాసం పెం పొం దించాలని గుంటూరు రేంజ్ ఐజి సి.ఎమ్ త్రివిక్రమ వర్మ, పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మండలం లోని కోటప్ప కొండపైన ఉన్న సమావేశ మందిరంలో శుక్ర వారం పల్నాడు జిల్లా నేరాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పల్నాడు జిల్లా ఎస్పీ వై. రవి శంకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగులో ఉన్న కేసుల పురోగతి గురించి ఐజి తెలుసు కున్నారు. త్వరితగతిన ఆయా కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం లో క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పట కప్పుడు అంచనా వేస్తూ,శాంతి భద్ర తలకు ఎటువంటి విఘాతం కలుగకుండా చూడా లని, పోక్సో కేసులు, ఎస్సి, ఎస్టీ కేసులు, మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించిన కేసుల దర్యాప్తుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివా రణకు కృషి చేయాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ఆయా ప్రాంతాల్లో వేగ నియంత్రి కలు,ప్రమాద హెచ్చరిక చిహ్నాలు ఏర్పాటు చేయా లన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ ముమ్మరం చేసి, దొంగ తనాలు నివారణకు కృషి చేయాలని, జైలు జీవితం గడిపి విడుదలైన వారి కదలి కలపై నిరంతర నిఘా పెట్టాలని సూచించారు.

తిరుణాళ్లలో అసౌకర్య కలగకుండా చూడాలి

వచ్చే నెల 18 న కోటప్పకొండలో జరగనున్న మహాశివరాత్రి తిరుణాళ్ల సం దర్భంగా బందోబస్తు,ట్రాఫిక్ నిర్వహణ ఏర్పాట్ల గురించి సమీక్ష నిర్వహించారు. ఛాయా చిత్రాల ప్రదర్శన ద్వారా తిరుణాళ్ల జరిగే ప్రాంతాలను, కొండకు వచ్చే మార్గా లను, పార్కింగ్ స్థలాలను, ఆయా గ్రామాల నుండి వచ్చే ప్రభలు నిలుపు స్థలాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేప ట్టాల్సిన చర్యల గురించి,ఎటుకంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి చర్చించారు.తిరుణాళ్లకు ఆయా గ్రామాల నుండి వచ్చే ప్రభల వివరాలను సేక రించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలి గించే పరి స్థితులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. తిరుణాళ్లకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున భక్తు లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. అదనపు ఎస్పీ జి.బిందు మాధవ్, రామ చంద్రరాజు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఐజి త్రివిక్రమ వర్మ, పక్కన ఎస్పీ, ఎఎస్‌పి తదితరులు

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

ప్రజాశక్తి-దుగ్గిరాల

అంతరాష్ట్ర దొంగగా వివిధ పోలీస్ స్టేషన్ లలో కేసు నమోదై ఉన్న నల్లబోతుల లక్ష్మణ్ అలియాస్ లక్ష్మణ్‌ను దుగ్గిరాల పోలీసులు గురువారం సాయంత్రం స్థానిక పాతలా కుల వద్ద అరెస్టు చేశారు. శుక్రవారం తెనాలి కోర్టుకు హాజరుపరచగా జడ్జి అతనిని రిమాండ్ విధిం చారు. ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం మాగుటూరుకు చెందిన లక్ష్మయ్యపై రాష్ట్రం లోని వివిధ జిల్లాలతో పాటు తెలంగాణలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 24 కేసులు నమో దైనట్లు పోలీసులు తెలిపారు. దుగ్గిరాల మండలం ఈమనిలో ఇటీవల జరిగిన ఒక దొంగతనం కేసులో పోలీసులు అతనిని అరెస్టు చేశారు .గ్రామానికి చెందిన చుక్క మల్లికాంబ ఊరికి వెళ్ళిన సమయంలో ఇంటి తాళం పగలగొట్టి 16 గ్రాముల బంగారం,వెండి సామాన్లు మొత్తం లక్ష రూపాయల విలువ గల సొత్తును దొంగిలిం చాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు దుగ్గిరాల ఎస్ఐ ఎ.శ్రీనివాసరెడ్డి సెంట్రల్ క్రైమ్ గుంటూరు సహకారంతో తన సిబ్బందితో అతనినీ అదుపులో తీసుకొని కోర్టుకు హాజరు పరిచారు. నిందితుని వద్ద నుండి దొంగలించిన సొత్తును రికవరీ చేసినట్టు ఎస్సై తెలిపారు.గుంటూరు జిల్లా ఎస్పీ కె ఆరిఫ్, మంగళగిరి ఎస్ డి పి ఓ జె రాంబాబు, సిఐ భూషణంలు, దుగ్గిరాల ఎస్ఐ, సిబ్బంది పీఎస్ రామకృష్ణ ఎం.రామకృష్ణ ఎండి జా నీ ల ను అభినందించారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 70,514
మిర్చి ఎగుమతి	: 75,897
మిర్చి నిల్వ	: 35,141

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 26,500
నెం.5	10,000- 22,000
273	12,000 - 20,000
341	10,000 - 25,000
4884	10,000 - 19,500
సూపర్ 10	18,000 - 24,000
నాన్ ఎసి	
తేజ	8,000 - 24,000
బడిగి	9,000 - 28,000
దేవనూరు డీలక్స్	9,000- 23,000
తాలుకాయలు	4,000 - 13,000



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శోభారాణి

టీబీ రోగులకు పౌష్టికాహారంలో ప్రథమం

పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శోభారాణి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

టిబి రోగుల పట్ల ఆరోగ్యశాఖ అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటోందని, వారికి పౌష్టికాహారాన్నీ విధిగా అందిస్తున్నామని పల్నాడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి (డిఎంహెచ్ఒ) డాక్టర్ శోభారాణి తెలిపారు. సంబంధిత అధికారులు, సిబ్బందితో తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో డిఎంహెచ్ఒ మాట్లాడుతూ టీబీ రోగులకు పౌష్టికాహారం అందించడంలో పల్నాడు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. టీవీ నివారణ కోసం రోగులకు మెరుగైన చికిత్స, మందుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా డ్రగ్ కంట్రోల్ ఇన్‌స్పెక్టర్, పలమనాలజిస్ట్, జిల్లా టీవీ నివారణ అధికారి డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టామన్నారు.



విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం 23, 24, 25 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు

ప్రజాశక్తి - నరసరావుపేట

విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం మొదలై 600 రోజులైన సందర్భంగా 23, 24, 25 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఆందోళనల్లో ప్రజలు పాల్గొనాలని ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 32 మంది విద్యార్థుల బలిదానం, పోరాటాలతో సాధించుకున్న ఫ్యాక్టరీని కార్పొరేట్లకు అప్పనంగా అప్పజెప్పడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పూనుకుందని, దీనికి వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం సాగుతోందని చెప్పారు. ఉద్యమంలో భాగంగా 27న విశాఖలో భారీ ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎ.మారుతి వరప్రసాద్, కె.రాంబాబు, బి.శ్రీనివాసరావు, వెంకట్, రంగయ్య, వెంకటేశ్వర్లు, వరహాలు, యిర్మియ పాల్గొన్నారు.

మండల ప్రత్యేకాధికారిగా రాధారాణి

ప్రజాశక్తి - బెల్లంకొండ

బెల్లంకొండ మండల ప్రత్యేకాధికారిగా సెరీకల్చర్ జిల్లా అధికారి పి.రాధారాణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెకు ఎంపిడిఒ బి.వెంకటరెడ్డి, తహశీల్దార్ నిర్మల, ఇతక అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మండలంలోని నందిరాజుపాలెంలో నాడు-నేడు కింద చేపట్టిన పనులను పరిశీలించారు.



అధికారుల ఒత్తిళ్లతో పేదలు అప్పులపాలు

- పునాదులకే పరిమితమైన ఇళ్లు
- స్థల విస్తీర్ణం పెంచాలని, రూ.5 లక్షలు ఇవ్వాలన్న సిపిఎం
- లే అవుట్లలో పరిశీలన, లబ్ధిదార్ల నుండి వివరాల సేకరణ

ప్రజాశక్తి - వినుకొండ



ఇళ్ల నిర్మాణాల పరిశీలనలో సిపిఎం నాయకులు

ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదార్లను అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఒత్తిడి చేస్తుండడంతో మైక్రో ఫైనాన్స్‌లను ఆశ్రయించి పేదలు అప్పుల పాలవుతున్నారని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.గోపాలరావు అన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టకుంటే స్థలాన్ని వెనుక్కు తీసుకుంటామనే బెదిరింపులు దారుణమని మండిపడ్డారు. వినుకొండలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించిన లే అవుట్‌లను సిపిఎం నాయకులు శుక్రవారం పరిశీలించారు. లబ్ధిదార్లతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ పట్టణంలోని పేదలకు ఏడు కిలోమీటర్ల దూరంలో ఇళ్లస్థలాలు ఇచ్చారని, అవికూడా కొండల మధ్య కేటాయించడంతో నివాసయోగ్యంగా లేవని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తామని ఎన్నికలప్పుడు వాగ్దానం చేసిన వైసిపి ఇప్పుడు దాన్ని విస్మరించిందని, మూడున్నరేళ్లయినా పునాదులకే నిర్మాణాలు పరిమితం అయ్యాయని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన సెంటు స్థలంలో జీవనం ఎలా సాధ్యమని, రూ.1.80 లక్షలతో ఇంటి నిర్మాణం ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. స్థల విస్తీర్ణం పెంచడంతోపాటు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశీలనలో సిపిఎం జిల్లా నాయకులు కె.హనుమంతరెడ్డి, పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు రంజాన్ బి, నాసర్ బి, తిరుమల లక్ష్మి, రాజారపు ముని వెంకటేశ్వర్లు, సిహెచ్ సురేష్‌రాజా, కె.శివరామకృష్ణ పాల్గొన్నారు.

మ్యాచ్‌లో తలపడుతున్న క్రీడాకారిణులు



మహిళల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నరసరావుపేట



పోటీలు ప్రారంభిస్తున్న రంగవల్లి

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, క్రీడల్లోనూ అదే ఒరవడి కొనసాగుతోందని ఎంఎఎం కళాశాలల సెక్రటరీ - కరస్పాండెంట్ మెదరమెట్ల రామశేషగిరిరావు అన్నారు. మండలంలోని కేసానుపల్లిలో ఉన్న ఎంఎఎం ఫార్మసీ కాలేజీలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళల బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పోటీలను హైదరాబాద్ ప్రొవిడిన్స్ గ్లోబల్ సీనియర్ మేనేజర్ గడిపూడి రంగవల్లి, చిలకలూరిపేట నిఖిల టెక్నో స్కూల్ డైరెక్టర్ శిరీష ఓలేటి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ శేషగిరిరావు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ స్థాయిలో నేడు మహిళలు నిలుస్తున్నారని, చదువు, క్రీడలు, ఉద్యోగాల్లో పురుషులతో పోటీగా రాణిస్తూన్నారని చెప్పారు. క్రీడల్లో క్రీడా స్ఫూర్తి ముఖ్యమని, పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. ఇదిలా ఉండగా తొలిరోజు పోటీలో మొదటి మ్యాచ్‌లో ఎంఎఎం కాలేజీ, తెనాలి జెఎంజె కాలేజీ క్రీడాకారుణులు పోటీ పడ్డారు. అనంతరం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ - ముప్పాళ్ల ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల క్రీడాకారుణులు తలపడ్డారు. శనివారం ఫైనల్స్ ఉంటా యని నిర్వాహకులు తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా చీరాల వై.ఎ గవర్నమెంట్ కాలేజ్ ఫర్ ఉమెన్ జిపిఎంఆర్ నీలా కుమారి, ముప్పాళ్ల ధనలక్ష్మి ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ వెంకట్రావు, జెఎంజె మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అరుణ సుజాత వ్యవహరిస్తున్నారు.



జిల్లా జట్లకు ఎంపికైన బాల,బాలికలు

టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి - ముప్పాళ్ల

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు టెన్నికాయిట్‌లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్ల ఎంపిక మండలంలోని బొల్లవరం జెడ్‌పి పాఠశాలలో శుక్రవారం చేపట్టారు. ఎంపికలను ఉమ్మడి గుంటూరు జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ స్కూల్ గేమ్స్ పెడరేషన్ సెక్రటరీ ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించనగా పోటీలను సర్పంచ్ బి.పూజిత శివరామిరెడ్డి ప్రారంభించారు. అండర్-14, అండర్-17 బాల, బాలికల విభాగాల్లో క్రీడాకారులను ఎంపిక చేశారు. అండర్-14 బాలుర జట్టుకు జి.రోహిత్ సాగర్, పి.మల్లిఖార్జునరావు, ఎమ్.అనిల్ కుమార్, వి.హర్షవర్ధన్, సి.హెచ్ కోటేశ్వరరావు, బాలికల జట్టుకు షేక్ సమీరా, డి.నవ్య, కె.దీప్తి సురేఖ, వి.సుమ, ఎ.పావని ఎంపికవగా అండర్-17 బాలుర జట్టుకు ఆర్.చరణ్ తేజ, ఎ.జయప్రకాష్, సి.హెచ్.తిమోతీ, షేక్ సమీర్, ఎస్.వీరేంద్ర, బాలికల జట్టుకు సి.హెచ్.శ్రావణి, వి.కుమారి, జె.మహి, బి.అభినయశ్రీ, పి.అనూష ఎంపికయ్యారు. వీరంతా ఈనెల 28న కృష్ణా జిల్లా జి.కొండూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికలను శ్రీరామిరెడ్డి, నాగిరెడ్డి, పి.తిరుపతిరావు పర్యవేక్షించారు. ఎంపిపి ఎం.పద్మారామలింగారెడ్డి, జెడ్‌పిటిసి ఎస్.చంద్రకళ, డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వ రరావు, ఎంపిడిఒ పుట్టారెడ్డి, తహశీల్దార్ భవానీశంకర్, ముప్పాళ్ల, బోల్లవరం హెచ్ఎమ్‌లు పార్వతి, సాంబశివరావు, నాగేశ్వరరావు, స్థానికులు బి.వెంకటరెడ్డి, వివిధ పాఠశాలల పిఇటిలు పాల్గొన్నారు.

నాలుగు పళ్ల విభాగంలో విజేత ప్రకాశం

ప్రజాశక్తి - దుర్గి



విజేతగా నిలిచిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్ల జత

మండల కేంద్రమైన దుర్గిలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 69వ వార్షిక కళ్యాణ మహోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల బండలాగుడు పోటీలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. శుక్రవారం పోటీల్లో భాగంగా నాలుగు పళ్ల విభాగంలో 12 జతలు పోటీ పడగా ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాల ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్లజత 5,100 అడుగుల దూరం లాగి విజేతగా నిలిచింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన వల్లభనేని మోహన్‌రావు జత 4,500 అడుగుల దూరం లాగి రెండో స్థానంలో నిలవగా, పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం చాగంటివారిపాలేనికి చెందిన తోలుసూరి శ్రీరామ్ యాదవ్ జత 3,387 అడుగులతో మూడో స్థానాన్ని దక్కించుకున్నాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పాల్గొన్న అన్ని జతలకూ కన్సోలేషన్ బహుమతులు ప్రదానం చేశారు. పోటీలను కటకం రామారావు, గుడా శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. పోటీలు శనివారంతో ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చేతి వృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

వృత్తిదారుల అభ్యున్నతి, సంక్షేమానికి కృషి చేయాలి

జిల్లా సమన్వయ కమిటీ సమావేశం డిమాండ్

30న విజయవాడలో రాష్ట్ర సదస్సు జయప్రదానికి పిలుపు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పిల్లలమర్రి బాలకృష్ణ

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చేతి వృత్తిదారులకు నిధులు కేటాయించాలని, వారి అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేయాలని వృత్తిదారుల జిల్లా సమన్వకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలో రత్నాల చెరువులోని సింహాద్రి శివారెడ్డి భవన్‌లో రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ మాట్లాడుతు రాష్ట్రంలో 1 కోటి 70 లక్షల మంది చేతి వృత్తిదారులు వత్తులుపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి అభివద్ధికి ఎటువంటి నిధులు కేటాయించకుండా మోసం చేస్తుందని విమర్శించారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తుల నుండి త్తుల నుండి చేతి వృత్తిదారులను దూరం చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల వల్ల చేతి వృత్తులు అన్ని ధ్వంసం అవుతున్నాయన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీసీలకు ఇచ్చే వివిధ పథకాలను రద్దు చేసి, బడ్జెట్‌లో కోత విధిస్తూ వృత్తిదారులను దగా చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన నిధులను కూడా వృత్తిదారుల సంక్షేమానికి ఖర్చు చేయటం లేదని, బిసి సబ్ ప్లాన్ రూ.35 వేల కోట్లు కేటాయించి ఆ నిధులు కూడా ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించి వృత్తిదారులకు అన్యాయం చేసిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృత్తిదారుల ఎడల అనుచరిస్తున్న మోసపూరిత చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 30వ తేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర వృత్తిదారుల సదస్సును జయప్రదం చేయాలని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం నాయకులు సోలా ముత్యాలరావు, క్షౌర వత్తిదారుల సంఘం నాయకులు మున్నంగి చలపతిరావు, చేనేత కార్మిక సంఘం నాయకులు కౌతారపు వెంకటేశ్వరావు , వత్తిదారుల సంఘం నాయకులు డోగిపర్తి రామారావు, బొజ్జా సుబ్బారావు, ఈమని రామారావు, సూర్య నారాయణ తదితరులు ప్రసంగించారు.

హైస్కూల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం స్థానిక పట్టాభిపురంలోని రవీంద్ర నగర్ మున్సిపల్‌హై స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్‌లో పదవ తరగతి క్లాసు రూమ్‌ను పరిశీలించి, విద్యార్థులకు సమ్మేటివ్ ఎగ్జామినేషన్- 1లో వచ్చిన మార్కులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు గురించి అడిగి తెలుసుకున్నారు. 40 మంది విద్యార్థులకు గాను 31 మంది హాజరు అయినట్లు గమనించి, వంద శాతం విద్యార్థుల హాజరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లెక్కల సబ్జెక్టు లో 95 మార్కులు వచ్చిన మీర్ సైదా, ఇంగ్లీష్ లో 89 మార్కులు వచ్చిన యూసఫ్ లుక్మాన్, 86 మార్కులు వచ్చిన బి. గిరిధర్, 89 మార్కులు వచ్చిన బి.సంరక్షితను అభినందిస్తూ పెన్నులను బహుకరించారు. విద్యార్థులకు గణితంపై ప్రశ్నలు అడుగుతూ, లెక్కల సబ్జెక్టు ఏమంత కష్టమైనది కాదని, మనసు పెట్టి అర్థం చేసుకుంటే చాలా సులభమన్నారు.అలాగే డ్రాయింగ్ క్లాసును సందర్శించి విద్యార్థులు వేసిన డ్రాయింగ్ పరిశీలించి వారిని అభినందించారు. అనంతరం మన బడి నాడు నేడు క్రింద మంజూరు అయిన రూ.1.88 లక్షలతో నిర్మిస్తున్న అదనపు గదులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఇఓ ఖుద్దూస్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.వీరబాబు, ఉపాధ్యాయులు ఎన్.బి. తిలక్, బి.ఎస్.రామకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

చేపల రిటైల్ యూనిట్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

అత్యున్నత పోషక విలువలు కలిగిన చేపల వినియోగం పెంచేందుకు జిల్లాలో రిటైల్ యూనిట్లు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లాలో ఆక్వా హబ్ రిటైల్ యూనిట్ల మత్స్య సంపద డొమెస్టిక్ మార్కెటింగ్‌పై మత్స్యశాఖ, పంచాయతీ, మెప్మా, డిఆర్‌డిఏ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద విక్రయాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో రాయితీపై ఏర్పాటు చేసే డొమెస్టిక్ మార్కెటింగ్ యూనిట్లకు లబ్ధిదారులను మత్స్యశాఖ, డిఆర్డిఏ, మెప్మా అధికారులు సమన్వయంతో ఎంపిక చేయాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన మినీఫిష్ రిటైల్ ఔట్‌లెట్‌లకు లబ్ధిదారుల ఎంపిక, బ్యాంకుల్లో లబ్ధిదారుల వాటా చెల్లింపు, బ్యాంకు రుణం మంజూరు, యూనిట్ల ఏర్పాటు ప్రక్రియ వారంలో పూర్తయ్యేలాగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా హబ్ కు సంబందించి స్పోక్స్ ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి రంగనాథబాబు, జెడ్పి సిఇఓ శ్రీనివాసరెడ్డి, డీపీవో కేశవరెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ, లీడ్ బ్యాంక్ మేనేజరు ఈదర రాంబాబు, జీడీసీసీ బ్యాంకు సీఈవో కృష్ణ వేణి, మార్కెటింగ్ ఏడీ రాజా బాబు పాల్గొన్నారు.

లే ఔట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీ గృహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ శుక్రవారం పరిశీలించారు. పెదరావూరు-2, జగ్గడిగుంటపాలెంలో 1, 2 బ్లాక్లలో నిర్మితమవుతున్న గృహాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి ఇళ్ళ నిర్మాణం పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం లబ్దిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్లు గోపాలం శరత్, రెడ్రౌతు బాలరాజు, తాడిబోయిన రమేష్, అక్కిదాసు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

పలు వార్డుల్లో సిపిఎం సర్వే



మంగళగిరి 13వ వార్డులో సమస్యలు తెలుపుతున్నస్థానికులు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రజా సమస్యలపై శుక్రవారం సిపిఎం బృందం మంగళగిరి పట్టణంలోని 13వ వార్డులో నిర్వహించారు. సర్వేలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను సిపిఎం బృందానికి వివరించారు. డబ్బులు చెల్లించిన వారికి టిడ్కో ఇళ్లు మంజూరయ్యాయని, నిజమైన పేదలకు ఇళ్లు రాలేదని తెలిపారు. ఇల్లు మంజూరయ్యాయని తెలిపారు. నిజమైన పేదలకు ఇల్లు రాలేదని వాపోయారు. సంక్షేమ పథకాలు ప్రభుత్వం కోత విధిస్తుందని తెలిపారు. పెన్షన్లు రేషన్ కార్డులు రద్దు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై.కమలాకర్ సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం నాయకులు టి శ్రీరాములు, ఎం బాలాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : మెల్లెంపూడి ఎస్టీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరచాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంటిఎంసి పరిధిలోని మెల్లంపూడి ఎస్టీ కాలనీలో సిపిఎం నాయకులతో కలిసి ఆయన సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో కోత పెట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆంక్షలు విధించారని ఆయన విమర్శించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేనందున మురుగునీరు పారుదల లేక ఎక్కడికక్కడే మురుగునీరు నిలిచిపోయి దోమలతో ఎస్టి కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే మురుగునీరు బయటకు పోయేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా. గృహ నిర్మాణ పథకం కింద ఇల్లు నిర్మించుకున్న పేదలకు, ప్రభుత్వం ఇచ్చే బిల్లులను లబ్ధిదారులకు అందచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, సిపిఎం నాయకులు కొరగంటి ప్రభాకర్ రావు, చందు నాయక్, భగవాన్ నాయక్, బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మెల్లంపూడి ఎస్‌టి కాలనీలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి తదితరులు

హోల్ సేల్ ధరలపై అదనంగా నిర్ణయిస్తాం

ప్రజాశక్తి కథనానికి మార్కెటింగ్ శాఖ ఏడీ స్పందన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఉన్న హోల్ సేల్ మార్కెట్‌లలో ఉన్న ధరలకు అదనంగా ఒక్క రూపాయితో రైతు బజార్లలో కూరగాయాల ధరలను నిర్ణయిస్తామని మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ రాజబాబు తెలిపారు. రైతు బజార్లలో రేటులో చేతివాటం శీర్షికన శుక్రవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు ఆయన స్పందించారు. విక్రయదారుల వద్ద తమ అధికారులు కమిషన్ తీసుకుంటున్నారనడంలో వాస్తవం లేదన్నారు. బోర్డు ధరల మేరకు విక్రయాలు జరపాలని ఆదేశించామన్నారు. కృష్ణ నగర్ రైతుబజారులో మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న రైతు బజార్లలో మురుగు సమస్య పరిష్కారం కోసం టెండర్లు పిలిచామన్నారు. కరోనా కారణంగా రైతు బజార్లకు వచ్చే వినియోగదారుల సంఖ్య తగ్గిందన్నారు.

వార్డు సచివాలయాల్లో అడిషనల్ కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని వార్డ్ సచివాలయ కార్యదర్శులు తప్పనిసరిగా సమయ పాలన పాటిస్తూ, ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు స్పందన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజ స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ గోరంట్లలోని 178, ఏటి అగ్రహారంలోని 90 వార్డ్ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా, నిర్దేశిత విదానంలో సచివాలయాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై అడ్మిన్ కార్యదర్శులకు చార్జి మెమోలు జారీ చేశారు. తొలుత సచివాలయాల్లో నిర్దేశిత విధానంలో రిజిస్టర్లు లేకపోవడం, మూమ్మెంట్ రిజిస్టర్లు పక్కాగా లేకపోవడం పై సంబందిత అడ్మిన్ కార్యదర్శులకు చార్జి మెమోలు ఇవ్వాలని సంబందిత సూపరిండెంట్‌ను ఆదేశించారు.



అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

ఫిరంగిపురంలో సిడిపిఒకు వినతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఫిరంగిపురం సిడిపిఒకు అంగన్వాడీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు కె విజయకుమారి, పి ధనలక్ష్మి మాట్లాడారు. అంగన్వాడీలకు గత ఎనిమిది సంవత్సరాలుగా టి ఏ లు చెల్లించడం లేదన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు కనీసమైన సౌకర్యాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయించడం, ఫేస్ యాప్‌ల ద్వారా అటెండెన్స్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, రూరల్ ప్రాంతాలలో నెట్ సౌకర్యం సరిగ్గా లేక ఇప్పటికే ఫోటోలు అప్లోడ్ కాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఇక పేస్ యాప్ ద్వారా అటెండెన్స్ ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఐసిడిఎస్ అధికారులు పీడీ, సిడిపిఒ, సూపర్వైజర్ పర్యవేక్షిస్తుండగా అదనంగా ఫుడ్ కమిషనర్లు, సచివాలయాలు పర్యవేక్షణ అధికారులు పేరుతో అంగన్వాడీలను చాలా చోట్ల మానసిక వేధింపులు గురి చేస్తున్నారన్నారు. అనేక చోట్ల రాజకీయ వేధింపులకు అంగన్వాడీ కార్యకర్తలు బలవుతున్నారన్నారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000, ఫేస్ యాప్ రద్దు, పర్యవేక్షణ పేరుతో వేధింపుల ఆపాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యన్.నందిని, కోటమ్మ, రజినీ, కవిత, రమాదేవి, భూలక్ష్మి తిరుమల దేవి, అనురాధ ఉన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దార్ భవానీశంకర్

జాతీయ ఓటర్ల దినోత్సవంపై సమీక్ష

ప్రజాశక్తి - ముప్పాళ్ల

ఈనెల 25వతేదిన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తీసుకోబోవు ఏర్పాట్లపై తహశీల్దార్ కార్యా లయంలో మండల తహశీల్దార్ భవానీ శంకర్, బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 25న మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల దినోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. మేజరు పోలింగ్ కేంద్రాలు ఉన్న పంచాయతీలలో ఒకే చోట కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఆ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పాల్గొనేలా చూడాలన్నారు. పద్దెనిమి దేళ్ల నిండిన యువతీ యువకులకు నూతన ఓటు నమోదు చేయాలన్నారు. డిటి లక్ష్మీప్రసాద్, ఆర్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

బిసి సాధికార సమితి కన్వీనర్‌గా సైదులు

ప్రజాశక్తి - వినుకొండ



ఈపూరుకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు బెల్లంకొండ సైదులు గౌడ్‌ను పల్నాడు జిల్లా బిసి సాధికార సమితి కన్వీనర్‌గా నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం పెనుకొండ టిడిపి కార్యా లయంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, సైదులును సన్మా నించారు. టిడిపి బీసీల పార్టీ అని, పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేసే ప్రతి వ్యక్తికీ ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. పార్టీ అభ్యున్నతికి, ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి కార్య కర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. సైదులు మాట్లాడుతూ జిల్లా కన్వీనర్‌గా తనకు అప్పగించిన బాధ్య తలను సమర్థవంతంగా నిర్వ హిస్తానని చెప్పారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జి.వెంకయ్య, ఈపూరు టిడిపి అధ్యక్షుడు కె.వెంకట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు చెవుల్లో ఇన్‌ఫెక్షన్‌కు అవకాశం

పిల్లల వైద్యులు డాక్టర్ సిద్ధార్థ

ప్రజాశక్తి - చిలకలూరిపేట



పట్టణంలో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలి, చలి గాలుల తీవ్రత పెరుగుతోంది. మంచు,చలి గాలుల కారణంగా ప్రజలు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ సిద్ధార్థ మాట్లాడుతూ, చిన్నారులు బాలింతలు, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడేవారు పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చిన్నపిల్లలకు చెవుల్లో ఇన్ ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని, వృద్ధులకు కీళ్ల నొప్పులు అధికమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇలాంటి సమ యంలో శరీరానికి వెచ్చదనం ఇచ్చే దుస్తులు, కాళ్లకు సాక్స్ ధరిస్తే మంచిదని చెప్పారు. బయటకు వెళ్లేటప్పుడు కళ్ళకు నేరుగా చలి గాలి తగలకుండా కళ్లఅద్దాలు పెట్టుకోవాలని, మంచినీళ్ల వేడిచేసి, వడ పోసుకుని మాత్రమే తాగాలని, వేడి ఆహారం తినడం మంచిదని సూచించారు. వీలైనంత వరకు బయట ఆహారపదార్థల జోలికి వెళ్లొద్దని అన్నారు. ఈ వాతావరణానికి దానిమ్మ పండ్లు తీసుకోవాలని,వేడి నీళ్ళల్లో తులసి ఆకులను వేసి ఆ నీటినీ తాగడం ద్వారా జలుబు సమస్య నుంచి బయటపడవచ్చని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారు ప్రథమ దశలోనే వెంటనే వైద్యు లను సంప్రదించాలని, నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు.

ఉగాది తర్వాత జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం

ప్రజాశక్తి - నకరికల్లు


చల్లగుండ్లలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి బాలు నాయక్

ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మండలంలోని చల్లగుండలో నిర్మిస్తున్న గృహాలను డిఆర్‌డిఎ పి డి. బాలు నాయక్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గృహాలు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ లబ్ధిదారులు డ్వాక్రా గ్రూపులో ఉన్నట్టయితే ప్రభుత్వం అందజేసే రూ.35,000 రుణం తీసుకోవచ్చన్నారు. ఉగాది పండగ తర్వాత జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు. ఎంపిడిఒ బి.శ్రీనివాస రెడ్డి, ఈఓపిఆర్‌డి గిరిధర్, హౌసింగ్ ఎఇ రసూల్, ఎపిఒ కె.ప్రసాద్, రమావత్ రాములు నాయక్ పాల్గొన్నారు.

కోటేష్‌కు సిపిఎం నాయకుల నివాళి

ప్రజాశక్తి - నూజెండ్ల



మండలంలోని గుర్రప్ప నాయుడుపాలెంకు చెందిన మాజీ సర్పంచ్ పాలెపోగు బాల గురవయ్య కుమారుడు కొండ కోటేష్ మృతదేహానికి సిపిఎం నాయకులు నివాళులర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు కె.హనుమంత్‌రెడ్డి, కౌలు రైతు జిల్లా ఉపా ధ్యక్షులు శివరామకృష్ణ,సిపిఎం మండల అధ్యక్షులు పాలపోగు ఆశీర్వాదంలు కోటేష్ కుటుంబాన్ని పరామర్శించారు. కాగా, 12 వ తేదీన వినుకొండలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కోటేష్, గుంటూరు ఎన్నారై హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం తుది శ్వాస విడిచారు.

దినసరి కూలి వచ్చేలా పని చేయాలి

ప్రజాశక్తి - నకరికల్లు


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న పిడి జోసఫ్ కుమార్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేసేవారు దినసరి కూలి వచ్చే విధంగా పనిచేయాలని పల్నాడు జిల్లా ఉపాధి హామీ పథకం పిడి, నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ తెలిపారు. నకరికల్లు లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన కొలత ప్రకారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల లోపు కూలీలు 250 రూ పాయలు వచ్చే విధంగా పని చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీల హాజరు శాతం పెరగాలన్నారు. ఎవరికైనా ఉపాధి హామీ కార్డు కావాలంటే ఏపీఓ కే ప్రసాద్ ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ గోపి, ఈసి కృష్ణకుమారి, సీనియర్ మెట్లు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

శావల్యాపురం మండల ప్రత్యేకాధికారి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - వినుకొండ


ఆవాస్ యోజన ఇళ్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

శావల్యాపురం మండల పరిషత్ కార్యా లయంలో మండల ప్రత్యేకాధికారిగా లోతేటి వరలక్ష్మీ శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఎంపిడిఒ, తహశీల్దార్ సాదరంగా కార్యాలయం లోకి ఆహ్వానించి ఆమెకు పుష్ప గుచ్ఛం అందజేశారు. శావల్యాపురంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద నిర్మితమవుతున్న ఇళ్ళను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతి కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజలకు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందేలా సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.శీతా రామయ్య, తహశీల్దార్ షేక్ జాన్ సైదులు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రత పాటించండి

ప్రజాశక్తి - బెల్లంకొండ

'ఫ్రై డే డ్రై డే' లో భాగంగా స్థానిక మసీదు సెంటర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీటి పాత్రలను,నీటి తొట్టెలను శుభ్రంగా కడిగి ప్రతి శుక్రవారం ఎండ నివ్వాలని అన్నారు. లేకపోతే, ఆయా పాత్రల్లో దోమలు గుడ్లు పెట్టి తమ సంతానాన్ని అభివృద్ధి చేసుకుంటాయని, దోమకాటు వలన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, స్వైన్ ఫ్లూ మొదలగు వ్యాధులు వస్తాయని చెప్పారు. ఆయా వ్యాధుల నివారణ గురించి తెలియజేసి, వారికి ఆయుష్ మందులను అందజేశారు. గ్రామంలోని మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. మండల వైసిపి మైనారిటీ అధ్యక్షులు బడే బచ్చా, ఎమ్ఎల్ హెచ్‌పి సునీత, ఎఎన్ఎం పి.మధులత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

ఫ్రైడే ఫ్రైడే సందర్భంగా మండలంలోని గణపవరంలో



శుక్రవారం అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యశాల డాక్టర్ ప్రసాద్ నాయక్ తెలిపారు. షేక్ అజీజ్, జ్యోతి, సువర్తల పాల్గొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్‌గా భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి - రెంటచింతల

రెంటచింతల మండల స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా గ్రామీణ పంచాయతీ ఆఫీసర్ భాస్కర్ రెడ్డినీ నియమిస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన ఉద్యానవన శాకాధికారి బెన్నీని నాదెండ్ల మండలానికి బదిలీ చేసినట్లు ఎంపీడీవో గౌసియా బేగం తెలిపారు.



ఆటోనగర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఆటోనగర్‌ను త్వరితగతిన పూర్తి చేసి కార్మికులకు అప్పగించాలని సీమాంధ్రా సేవా సమితి కోరింది. ఈ మేరకు శుక్రవారం చిలకలూరిపేట తహశీల్దార్ కార్యా లయం అధికారి రవికుమార్‌కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మెకానికులు, అనుబంధ కార్మికులు, అద్దెల కొట్లు,రోడ్ల పక్కనే తమ జీవితాలను కొనసాగిస్తున్నారని వారికి అవసరమైన ఆటోనగర్ ను నేటికీ అందచేయకపోవడంతో వారు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోందని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.భాను ప్రసాద్ అన్నారు. ఆటోనగర్ ను కార్మికులకు అందుబాటులోకి తెస్తే అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం, లోక్ సత్తా పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు ఎం.ప్రసాద్, నాయకులు షేక్ రఫీ, సయ్యద్ సుభాని, న్యాయవాది వెంకయ్య పాల్గొన్నారు.

కంభంపాడులో ఉచిత పశువైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజెండ్ల

మండలంలోని కంభంపాడులోని ఎంపిడబ్ల్యుఎస్‌లో సంగం డెయిరీ, ధూళిపాళ్ల మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా వైద్యం చేసి, మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా గర్భాకోశ వ్యాధులు, సూడిపరీక్షలు, ఎద ఇంజక్షన్లు, తిరగ కట్టుట వంటి సమస్యలు, చర్మవ్యాధులు, దూడలకు, గేదెలకు నులిపురుగుల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సంగం డెయిరీ మాజీ డైరెక్టర్ జి.హనుమంతరావు, వైద్య బృందం సభ్యులు డాక్టర్ ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ఆనంద్ బాబు,ఎంసిసి మేనేజర్ కె.నాగ ప్రభు, ఎఫ్ఎస్ఎం ప్రసాదు, వేతన కార్యదర్శి వై సుబ్బారావు పాల్గొన్నారు





రీసర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-పెదకూరపాడు

రీ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని పెదకూరపాడు తహశీల్దార్ క్షమారాణి కోరారు. మండలంలోని చిన్నమక్కెనలో శుక్రవారం రీసర్వేపై గ్రామ సభ నిర్వహించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ అధ్యక్షత వహించారు. ఎంపిపి మీరయ్య, యార్డు చైర్మన్ సాంబిరెడ్డి, అనిల్, శివాజీ, సుభాని పాల్గొన్నారు.

జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ సాయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పోలియోతో బాధపడుతున్న చెన్నా వీరాంజనేయులుకు రూ.8 వేల ఖరీదు చేసే రెండు బ్యాటరీలను జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ అధినేత జాన్ సైదా శుక్రవారం అందజేశారు. పట్టణ పరిధిలోని 15వ వార్డు పసుమర్రు గ్రామానికి చెందిన వీరాంజనేయులుకు రెండు కాళ్ళు లేవని, అతని మూడు చక్రాల వాహనానికి ఈ బ్యాటరీలను ఉచితంగా అంద జేసినట్టు జాన్‌సైదా తెలిపారు. సేవా దక్పథంతో పనిచేస్తున్నామన్నారు.

ఆస్తి పన్ను వసూలు వేగవంతం చేయాలి

జిఎంసి అదనపు కమిషనర్ పెద్ది రోజ



ప్రజాశక్తి-గుంటూరు

ఆస్తి పన్ను నూరు శాతం వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించి, జనవరి 30లోగా నిర్దేశిత లక్ష్యం చేరుకోవాలని జిఎంసి అదనపు కమిషనర్ పెద్ది రోజ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం డిప్యూటీ కమిషనర్లతో కలిసి పన్ను వసూళ్లు, లక్ష్యాల విధింపు, సచివాలయాల పర్యవేక్షణ, షాప్స్ రెన్యువల్స్‌పై రెవెన్యూ అధికారులు, ఆర్ఐలతో సమీక్ష నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ మార్చి వరకు వేచి చూడకుండా, ఇప్పటి నుండే పన్ను వసూళ్లు వేగవంతం చేయాలన్నారు. రూ.2 లక్షలు మించిన అసెస్మెంట్‌ల వసూళ్ళ భాధ్యత రెవెన్యూ అధికారులే చూడాలని, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, డిప్యూటీ కమిషనర్లకు కూడా వేర్వేరుగా లక్ష్యాలను కేటాయిస్తూ, శనివారం మధ్యాహ్నం వరకూ కేవలం పన్ను వసూళ్ళపైనే దృష్టి సారించాలన్నారు. 2010 నుండి బకాయి ఉన్న ఆస్తి, ఖాళీ స్థల పన్ను వసూలు చేయాల్సిందేనని, నిర్మాణంలో ఉండి, బకాయి ఉన్న ఖాళీ స్థలాల పన్ను 60 శాతం వసూలు చేయాలన్నారు. అలాగే నీటి చార్జీల బకాయిల నుండి కుళాయిలు లేని గృహాల వివరాలు అందిచాలని, కమర్షియల్ భవనాలకు డొమెస్టిక్‌లో ఇచ్చిన కుళాయిల వివరాలను త్వరితగతిన అందించాలన్నారు. వార్డు సచివాలయాల భవన యజమానుల నుండి బకాయిలు ఉన్న ఆస్తి పన్ను వసూళు చేయాలని, వీలైనంత వరకూ సచివాలయాల భవనాలను సంబధిత ప్రాంతంలోనే ప్రభుత్వ భవనాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, ఆర్ఓలు ప్రసాద్, బాలాజి బాష, పోలేశ్వరరావు, రవికుమార్, ఆర్.ఐ.లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్కేకు అగ్రిగోల్డ్ బాధితుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

ఎంటిఎంసి పరిధిలోని ఆటో నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతు అగ్రిగోల్డ్ బాధితులు కన్నీటితో ప్రత్యేక విజ్ఞాపన పత్రమును ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డికి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ ఆరునెలల్లో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. రూ.10,20, వేల బాండ్లు ఇంకా మూడున్నర లక్షలు పైగా ఉన్న కుటుంబాలు ఇంకా డబ్బులు అందక రోదిస్తున్నారని, రూ. 20వేలు డిపాజిట్ చేసిన 7 లక్షల కుటుంబాలు పైగా ఉన్నవారు ఆర్థిక మానసిక క్షోభ అనుభవిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, గౌరీ శంకర్, కృష్ణ, భాస్కర్ బాబు పాల్గొన్నారు.



బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షునిగా సత్యనారాయణ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో శుక్రవారం పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా పట్టణానికి చెందిన మంద్రు సత్యనారాయణ, సంఘం మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలుగా బిట్రా ఈశ్వరి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్ వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్నం నాగబాబు, సంఘం మహిళా విభాగంలో జిల్లా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతి, నాయకులు వాకా మాధవరావు, ఆలా శివాజీ, తిరువీధుల కిరణ్, కాటూరి పావని తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీలో బి.ఫార్మసీ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో బీఫార్మసీ మొదటి సంవత్సర తరగతులను ప్రొఫెసర్ పి రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధులు, ఆరోగ్య సమస్యలు అధికమవుతున్న ప్రస్తుత తరుణంలో ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసీరంగం ప్రధాన పాత్ర వహిస్తుందన్నారు. అందుకు కావలసిన సదుపాయాలు అందిస్తామని తెలిపారు. విశ్వవిద్యాలయ రెక్టార్ వరప్రసాద్ మూర్తి, ఒఎస్‌డి డాక్టర్ కే సునీత మాట్లాడుతూ వత్తి విద్య కోర్సుల వలన విశ్వవిద్యాలయం అభివద్ధి పథంలో నడుస్తుందన్నారు. మందుల ప్రభావాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రోగుల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసీ విద్యార్థుళక్ష్త్ర ముఖ్యపాత్ర వహిస్తారన్నారు. చీఫ్ వార్డెన్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ వసతి గహాలలో నివసించే వారికి అన్ని సదుపాయాలను కల్పిస్తామన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ ప్రమీలరాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నియమ నిబంధనలు పాటిస్తూ మంచి ప్రవర్తనతో ఎదగాలని క్లాసులకు హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డి. రవిశంకర్ రెడ్డి , ఎస్ కే మస్తానమ్మ, యు. అన్నపూర్ణ , కె. సజన, కె. విజయ్ కిషోర్, కె ఈ. ప్రవళిక, డి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

దాతల సహకారంతోనే నాట్కో సెంటర్ నిర్వహణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

క్యాన్సర్ చివరి దశలో చికిత్స కోసం నాట్కో క్యాన్సర్ కేంద్రానికి వచ్చే రోగులకు అందుతున్న సేవలు ప్రశంసనీయమని ప్రముఖ అంకాలాజిస్టు డాక్టర్ గడ్డిపాటి జగదీష్ బాబు అన్నారు. శుక్రవారం ఆ కేంద్రాన్ని డాక్టర్ జగదీష్ బాబు తో పాటు వారి కుటుంబ సభ్యులు గడ్డిపాటి నెహ్రూ బాబు, డాక్టర్ గడ్డిపాటి స్వరూప రాణి, డాక్టర్ నీత చంద్రావతి సందర్శించారు. ఇటీవల నాట్కో ట్రస్ట్‌తో కల్సి గడ్డిపాటి కస్తూరి దేవి, డాక్టర్ రామమోహన్ రావు, శివరామకృష్ణ బాబు ల స్మృతిగా క్యాన్సర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన అత్యాధునిక సాంకేతిక మమోగ్రఫి పరికరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ గడ్డిపాటి కుటుంబ సభ్యులు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. నాట్కో సెంటర్ సమన్వయ కర్త అశోక్ కుమార్ నాట్కో లో క్యాన్సర్ రోగులకు అందుతున్న సేవలను గడ్డిపాటి కుటుంబ సభ్యులకు వివరించారు. డాక్టర్ దుర్గ ప్రసాద్, డాక్టర్ శివరామకష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అభిషేక్ పాల్గొన్నారు.



మమోగ్రఫీ పరికరాన్ని పరిశీలిస్తున్న వైద్యులు

నాడు - నేడు పనుల పరిశీలన

విద్యార్థులతో కలసి మధ్నాహ భోజనం చేసిన డిఇఒ

ప్రజాశక్తి దుగ్గిరాల

జిల్లా విద్యాశాఖ అధికారిణి పి శైలజ శుక్రవారం మండలంలోని ఈ మని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు దుగ్గిరాలలోని విబి ఎం ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించిన అనంతరం విద్యాబోధన గురించి విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించి ప్రోగ్రెస్ పై ఆరా తీశారు. ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశారు. దుగ్గిరాల ఎలిమెంటరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



యువత కోసం యువగళం పాదయాత్ర

పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి-తెనాలి: వైసిపి పాలనలో యువశక్తి నిర్వీర్యమైపోయిందని టిడిపి పాలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యతో యువత ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, యువతను మేల్కొలిపేందుకే లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టినట్లు ఆయన చెప్పారు. స్థానిక కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం పాదయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకూ 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్ల మేర టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. పాదయాత్రను అడ్డుకునేందుకు వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను టిడిపి శ్రేణులు తిప్పి కొట్టాలన్నారు. వైసిపి పాలనలో యువతకు ఉపాధి లేదని, రాష్ట్రం గంజాయి హబ్‌గా మారిందన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయలేదన్నారు. పాదయాత్రకు సంఘీభావంగా ఈనెల 23న లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కొల్లూరు నుంచి వేమూరు వరకూ పాదయాత్ర చేపట్టినట్లు ఆయన చెప్పారు. పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెనాలి, వేమూరు నియోజకవర్గాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆనందబాబు తదితరులు

జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యులుగా హకీంజానీ

ప్రజాశక్తి-తెనాలి



జిల్లా గ్రంథాలయ సంస్థ పుస్తక ఎంపిక సలహా కమిటీ సభ్యునిగా పట్టణానికి చెందిన ప్రముఖ బాలసాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీం జానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఎంపిక చేశారు. 2020-2021 సంవత్సరానికి ఎంపిక చేసిన కమిటీనే కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారని హకీంజాని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను పట్టణంలోని జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కె.ఝాన్సిలక్ష్మి ద్వారా శుక్రవారం అందుకున్నారు. మొత్తం 19 మంది సభ్యుల్లో హకీంజాని ఒకరు. సభ్యునిగా గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను ఎంపిక చేసి, జిల్లా గ్రంథాలయ సంస్థకు పంపుతారు. వాటిలో అవసరమైన వాటిని కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచుతారని హకీంజాని తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తెనాలి

పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యసేవలను మరింత చేరువ చేయాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ ఇ.అన్నపూర్ణ, మున్సిపల్ ఆరోగ్యాధికారిణి డాక్టర్ కెహెచ్ నిర్మల, పలువురు వైద్య బృందంతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య రంగంలో వైసిపి ప్రభుత్వం పలు సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. దానిలో భాగంగానే ఫ్యామిటీ డాక్టర్ కాన్సెప్ట్ కూడా ప్రవేశ పెట్టారని, వైద్య బృందం ఆ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ డి.శారద, అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యబృందం పాల్గొన్నారు.



సాంఘిక నాటక కళాకారుడు ఆనందరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎన్టీఆర్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో శుక్రవారం ఎన్టీఆర్ నటించిన సామ్రాట్ అశోక్ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిరోజూ ఓ కళాకారుని సత్కరిస్తున్న సంగతి తెలిసిందే. దానిలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ సాంఘిక నాటక కళాకారుడు ఎంపి ఆనందరావును ఉత్సవ కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో తోట శ్రీకాంత్, శాఖమూరి చలపతిరావు, ఎం.పి శ్రీదేవి, బాలసుబ్రహ్మణ్యం, టి.నటరాజు, దేవిశెట్టి కృష్ణారావు, పి.పోతురాజు, అయినాల మల్లేశ్వరరావు, ఎం.రాఘవరావు, ఇ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

12న గుంటూరులో బిపి మండల్ విగ్రహావిష్కరణ

భారీగా తరలిరావాలని నాయకుల పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఫిబ్రవరి 12వ తేదీ గుంటూరులోని అమరావతి రోడ్డు సినీ స్క్వేర్ జంక్షన్ వద్ద జరగనున్న మాజీ బీహార్ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ కాంస్య విగ్రహావిష్కరణకు తాడేపల్లి నుండి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని డాక్టర్ ఆళ్ల వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం రాత్రి తాడేపల్లిలోని తాడిబోయిన నాగేశ్వరరావు నివాసంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.సుందరరావుయాదవ్, కెటివి ప్రసాద్, డి.రామారావు, డి.శివకుమార్, ఎ.తులసీరామ్, కె.సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్స్ విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు


రాజ్యలక్ష్మి


యశ్వంత్‌రెడ్డి

వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మూడు బంగారు పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటీవల జేఎన్‌టీయూ కాకినాడ విడుదల చేసిన 2018-22 బ్యాచ్ ఇంజినీరింగ్ ఫలితాలలో తమ విద్యార్థులు వివిధ విభాగాలలో మూడు బంగారు పతకాలు సాధించారని వెల్లడించారు. మెకానికల్ విభాగానికి చెందిన గొంటు యశ్వంత్‌రెడ్డి 9.17 సీజీపీఏతో టాపర్స్ విభాగంలో, ప్రొఫెసర్ అల్లం అప్పారావు గోల్డ్ మెడల్ విభాగంలో బంగారు పతకాలు సాధించారన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో దేవరపాటి రాజ్యలక్ష్మి అనే విద్యార్థి 9.12 సీజీపీఏతో బంగారు పతకము సాధించిందన్నారు. విద్యార్థులు ఈ బంగారు పతకాలను జేఎన్‌టీయూ 9వ స్నాతకోత్సవంలో అందుకోనున్నారని తెలిపారు. బంగారు పతకాలను సాధించిన విద్యార్థులను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు అభినందించారు.

అంతర్జాతీయ సమావేశాలకు వర్సిటీ అధ్యాపకులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు


వర్సిటీ అధ్యాపకులను అభినందిస్తున్న విసి తదితరులు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అధ్యాపకులు ఆచార్య సరస్వతి రాజ్ అయ్యర్, ఆచార్య కడిమి మధుబాబు లకు అరుదైన గౌరవం దక్కింది. ప్రఖ్యాత అంతర్జాతీయ వ్యవస్థ అయినా ఐక్యరాజ్యసమితి అంతర్జా తీయ సమావేశాలకు పాల్గొనేందుకు ఆహ్వానం దక్కింది. దుబాయ్ కేంద్రంగా ఏడాది మే 19 నుండి 22వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు వివిధ అంశాలపై జరిగే అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలను సమర్పించేందుకు అవకాశం లభించింది. ఈ సమావేశాలకు 75 దేశాల నుండి వివిధ విభాగాలలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన ప్రముఖులు తోపాటు ఐక్యరాజ్యసమితి ప్రముఖ ప్రతినిధులు కూడా హాజరు కానున్నారు. వర్సిటీ పాలకమండలి సభ్యులు, సోషల్ సైన్స్ విభాగ డీన్, ప్రొఫెసర్ సరస్వతి రాజ్ అయ్యర్ దేశంలో జరుగుతున్న లింగ వివక్ష పై వర్కింగ్ పేపర్‌ను, వర్సిటీ కళాశాల అభివద్ధి మండలి డీన్, ఎకనామిక్స్ విభాగధిపతి ఆచార్య కడిమి మధుబాబు పేదరికం సమ్మిళిత అభివృద్ధి సంక్షేమంపై వర్కింగ్ పేపర్‌ను అంతర్జాతీయ సమావేశాలలో సమర్పించనున్నారు. ఐక్యరాజ్యసమితి వంటి ప్రముఖ వ్యవస్థలలో జరిగే అంతర్జాతీయ సమావేశాలకు వర్సిటీకి చెందిన అధ్యాపకుల పరిశోధన పత్రాల ఎంపికపై వర్సిటీ ఉన్నతాధికారులు అభినందనలు వ్యక్తం చేశారు. వర్సిటీ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్, రెక్టర్ ఆచార్య పి వరప్రసాద్ మూర్తి, రిజిస్టర్ ఆచార్య బి కరుణ, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎల్ ఉదయ్ కుమార్, నూట అధ్యక్ష, కార్యదర్శులు ఆచార్య నాగరాజు, ఆచార్య హరిబాబు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు ఆచార్య సరస్వతి రాజ్ అయ్యర్, ఆచార్య కడిమి మధుబాబులను అభినందించారు.

డిజిటల్ టివి ప్రసారాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



బిఎస్ఎన్ఎల్, ఉల్కా టివి కలిసి సంయుక్తంగా అందించే డిజిటల్ టెలివిజన్ ప్రసారాలు జిల్లాలో శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. విజయవాడలో బిఎస్ఎన్ఎల్ బోర్డు డైరక్టర్ వివేక్ బంజాల్ లాంఛనంగా ప్రారంభించారు. దీంతో ఈ ప్రసారాలు జిల్లాలో కూడా అందుతున్నాయి. జిల్లాలో ఫైబర్ బ్రాడ్ బ్రాండ్ విభాగంలోని ప్రస్తుత, కొత్త వినియోగదారులు వినియోగించుకోవాలని బిఎస్-ఎనల్ జిల్లా జనరల్ మేనేజరు ఎస్.శ్రీధర్ కోరారు.


కరపత్రాలతో విద్యార్థులు, డాక్టర్ మొహమ్మద్ తదితరులు

సుమేధ హైస్కూల్లో ఫిట్స్‌పై అవగాహన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో ఫిట్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ షాహిన్ మొహమ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఫిట్స్ అంటే ఏమిటి, ఈ సమస్య ఉన్న వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ వ్యాధిని ఎలా నయం చేసుకోవచ్చు అనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాంబాబు, మోటివేషనల్ స్పీకర్ హర్ష శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు మద్దతు ధర దక్కేలా చూడాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేలా వ్యవసాయ, రెవెన్యూ, పౌర సరఫర శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్డ్ అధ్యక్షతన జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వలన ధాన్యం పాడైపోతుందని రైతులు అందోళన చెంది ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి తడిచిన ధాన్యంను మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయాలని ఆదేశించారన్నారు. ధాన్యం నిర్దేశిత తేమ 17 శాతం ఉన్న 75 కేజీలు రూ.1545 కు కొనుగోలు చేస్తారని, అదనంగా ఉన్న తేమ ప్రతి ఒక్క శాతంకు కేజీ తరుగు తీసి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1100 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, 1228 మంది రైతులకు రూ.14.79 కోట్ల నగదు జమ చేయడం జరిగిందన్నారు. రబీ పంటల సాగుకు రైతు భరోసా కేంద్రాలలో సబ్సీడీపై విత్తనాలు అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎరువులు సకాలంలో సరఫరా అయ్యేలా మార్కెఫెడ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో డి.పి.ఎ, కాంప్లెక్స్, పోటాష్, సూపర్ పాస్పేట్, అమోనియం సల్ఫేట్ ఎరువులు 25940 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని, మరో 20758 మెట్రిక్ టన్నుల ఎరువులు రావలసి ఉన్నాయని చెప్పారు. రబీలో సాగు చేసిన పంటలను ఇప్పటి నుంచే ఈ క్రాప్ బుకింగ్ ప్రారంభించాలన్నారు. పంట పోలాలకు సక్రమంగా సాగు నీరు అందించేందుకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటి నుంచే కెనాల్స్ మరమ్మత్తులు, తూటికాడ తొలగింపుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి సక్రమంగా అమలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సుజాత, ఏపీఎంఐపీ అధికారి వజ్రశ్రీ, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, మార్కెఫెడ్ డీఎం కృష్ణారావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

26న ట్రాక్టర్స్ ర్యాలీలు నిర్వహించండి

పోస్టర్ ఆవిష్కరించిన రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

అఖిల పక్ష రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపు మేరకు జిల్లా, మండల కేంద్రాల్లో ఈనెల 26న జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని విజయవంతం చేయాలని రైతు సంఘాల సమన్వయ సమితి జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో రైతు సంఘాల సమావేశం కంచుమాటి అజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్స్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో పాల్గొన్న వివిధ రైతు సంఘాల నాయకులు అజయ్‌కుమార్, కొల్లి రంగారెడ్డి, ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, కాలువ శ్రీధర్ రావు పాటిబండ్ల కోటేశ్వరరావు, పిల్లి చెన్నకేశవులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, రైతు రక్షణ వేదిక నాయకులు ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాలరావు, ఏపీ రైతు సంఘం నాయకులు పచ్చల శివాజి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్ట బెట్టడానికి అక్రమంగా తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం, విద్యుత్ చట్ట సవరణ బిల్లు ఉపసంహరించాలని, అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫారసులు ప్రకారం మద్దతు ధరల చట్టం తేవాలని, రైతుల రుణమాఫీ చట్టం చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన ఏడాదిపాటు సాగిన ఉద్యమం జరిగిన నేపథ్యంలో కేంద్రం మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా కేంద్రం రైతుల ఇతర డిమాండ్ల పరిష్కారానికి హామీ ఇచ్చిందని, కానీ ఏడాది గడిచినా హామీ నెరవేర్చలేదన్నారు. ఈ స్థితిలో రైతుల మేలు కోసం కోరుతున్న మద్దతు ధరల గ్యారెంటీ చట్టం, రుణమాఫీ చట్టం తదితర డిమాండ్ల సాధన కోసం మరో ఉద్యమం ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించిందని తెలిపారు. ప్రధాన డిమాండ్స్‌గా పంటల బీమాను ప్రభుత్వమే చొరవ తీసుకొని అమలు చేయాలని, ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఉద్యమ సందర్భంగా రైతులపై పెట్టిన కేసులు అన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని, రైతులకు, కౌలు రైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరిగే ఈ ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు.

అడ్వర్టైజింగ్ బోర్డులు, హోర్డింగ్‌లకు ఛార్జీల వసూళ్లు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు నగరంలో అడ్వర్టైజింగ్ బోర్డు, హోర్డింగ్ ఏజెన్సీల నుండి మీడియా డివైజ్ డిస్ప్లే ఛార్జీలు వెంటనే వసూళ్లకు కార్యాచరణ సిద్దం చేయాలని, బోర్డులకు క్యూఆర్ కోడ్, జియోట్యాగ్ వచ్చే వారంలోగా చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ మీడియా డివైజ్ ఫీజుల వసూళ్లలో పురోగతి లేదని, ప్రత్యేక బృందాల ద్వారా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఫీజులు చెల్లించని వారి బోర్డులు తొలగించాలని ఆదేశించారు. అలాగే బోర్డులకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని, ప్రతి బోర్డుకు జియోట్యాగ్‌లను రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు. సచివాలయం పరిధిలో ఎక్కడా అనధికార కట్టడాలు ఉండడానికి వీలు లేదన్నారు. ,అనధికారగానీ, అక్రమ కట్టడాలను అడ్డుకోకుంటే సంబంధిత ప్లానింగ్ కార్యదర్శిదే బాధ్యత అన్నారు. నగరంలో ఉన్న అనధికార లే అవుట్స్‌ని ఇన్ ప్రిన్సిపుల్ లేఅవుట్స్‌గా దరఖాస్తు చేయించాలని, ఆ విధంగా ఉంటేనే నూతన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వటం సులభంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు అంటించినా, బ్యానర్లు కట్టినా పోలీసు కేసు నమోదు చేయడంతో పాటు, భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల విస్తరణలో పెండింగ్ పనులు వేగవంతం చేయాలని, నూతనంగా విస్తరణ పనులు చేపట్టే ప్రాంతాల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేయాలన్నారు. రోడ్డు విస్తరణ ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్ల నిర్మాణంపై ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ కోటయ్య, ఏసిపిలు కాలేష, బాబురావు, అశోక్ కుమార్, అజయ్ కుమార్, సూపరింటెండెంట్ ప్రసాద్, టిపిఎస్‌లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.